# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 24.02.2026

ప్రజారాజధాని అమరావతిలో పర్యటించిన నామి ఐలాండ్, సియోల్ జాతీయ యూనివర్సిటీ(దక్షిణ కొరియా) బృందం

తెలుగు రాష్ట్రాలలో పర్యటిస్తున్న నామి ఐలాండ్, సియోల్ జాతీయ యూనివర్సిటీ(దక్షిణ కొరియా) బృందం సోమవారం ఫిబ్రవరి 23న ప్రజారాజధాని అమరావతిలో పర్యటించింది. పర్యటనలో భాగంగా రాయపూడిలోని APCRDA కార్యాలయాన్ని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధి గురించి CRDA అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అమరావతిలో ప్రణాళికాయుతంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతి, రాజధాని నిర్మాణంలో అమలు చేస్తున్న సమగ్ర మౌలిక వసతుల ప్రణాళికలు, దీర్ఘకాలిక రాజధాని అభివృద్ధి వ్యూహాలు వంటి అంశాలను అధికారులు విదేశీ బృందానికి వివరించారు. అమరావతిలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, టూరిజం ప్రాజెక్టులు, విద్య, పరిశోధన అంశాలలో భాగస్వామ్యాలకు ఉన్న విస్తృత అవకాశాలు, సుస్థిర పట్టణ ప్రణాళిక అంశాలపై అధికారులు దక్షిణ కొరియా బృందానికి వివరించారు.

అనంతరం APCRDA కమిషనర్ కె. కన్నబాబు, ఐ.ఏ.ఎస్. గారితో బృందం భేటీ అయ్యింది. రాజధాని అమరావతి ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించే వివిధ వస్తువులు కలిగిన గిఫ్ట్ బ్యాగ్‌ను కమిషనర్ గారు బృందంలోని సభ్యులకు అందజేశారు. బృందంలోని సభ్యులతో అమరావతిలో పర్యాటక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాల గురించి కమిషనర్ గారు చర్చించారు. స్థానిక సంస్కృతి, ఆవిష్కరణలు, పర్యాటక అభివృద్ధి, పెట్టుబడులకు అనుకూలమైన అభివృద్ధి చెందిన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో ముందుటామని APCRDA కమిషనర్ గారు బృందానికి తెలిపారు.

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దక్షిణ కొరియా బృందం అమరావతిలోని పలు ప్రాంతాలను సందర్శించింది. సీడ్ యాక్సెస్ రహదారి, ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్న ప్రాంతాలు, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగంగా ఎంఎల్ఏ & ఎంఎల్సీలకు నిర్మించిన టవర్లు అలాగే జీఏడి, HOD టవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న సైట్‌లను బృందంలోని సభ్యులు పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనతో అమరావతి ప్రాంత సాంస్కృతిక వారసత్వం, పర్యాటక అభివృద్ధి, సుస్థిరమైన విధానాలతో అభివృద్ధి చెందుతున్న రాజధాని నగర రూపురేఖలపై వారికి సమగ్ర అవగాహన లభించింది.

దక్షిణ కొరియా బృందంలోని సభ్యులు:
నామి ఐలాండ్  (విద్య & కళలు విభాగం)  బృందంలోని సభ్యులు:

1. KYEONG WOO MIN / CEO
2. JINWOOK KWON / Senior Producer, Cultural Projects Department
3. CHIRAG SESHU JALADI / Producer, Cultural Projects Department

సియోల్ జాతీయ యూనివర్సిటీ(ఆసియా సెంటర్) బృందంలోని సభ్యులు:

4. SUNG YONG KANG / Director, Center for South Asian Studies
5. SEONGHO CHOI / Senior Researcher, Center for South Asian Studies

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),**
**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 52223

**Press Release**
Date: 24.02.2026

**Nami Island and Seoul National University Delegation Visits Amaravati to Explore Tourism, Cultural Exchange and Development Opportunities**

As part of an outreach initiative facilitated by the Honorary Consulate General of the Republic of Korea in Hyderabad, an international delegation comprising representatives from Nami Island, South Korea, and the Seoul National University (SNU) Asia Centre – Centre for South Asian Studies visited Amaravati during their multi-day tour across Andhra Pradesh. The visit focused on exploring avenues for tourism collaboration, cultural exchange, academic engagement, and strengthening Buddhist heritage linkages between the two regions.

The visiting delegation from Nami Island included Mr. Kyeong Woo Min, CEO; Mr. Jinwook Kwon, Senior Producer, Cultural Projects Department; and Mr. Chirag Seshu Jaladi, Producer, Cultural Projects Department. Representing the Seoul National University Asia Centre were Prof. Sung Yong Kang, Director, Centre for South Asian Studies, and Mr. Seongho Choi, Senior Researcher. Sri Suresh Chukkapalli, Chairman of Phoenix Group and Honorary Consul General of the Republic of Korea in Hyderabad, extended support and guidance for the overall visit and engagements in the State.

During their schedule in Amaravati, the delegation met officials of the Andhra Pradesh Tourism Authority (APTA) and Andhra Pradesh Tourism Development Corporation (APTDC). Smt. Amrapali Kata, IAS, CEO & MD of APTA and APTDC, highlighted the importance of structured cultural exchange programmes, collaborative tourism initiatives, and cross-country educational partnerships that strengthen heritage connections and people-to-people engagement between India and the Republic of Korea.

The delegation later visited the APCRDA Office at Rayapudi, where a comprehensive presentation was delivered outlining Amaravati's development vision, including the Digital Twin Amaravati initiative, integrated infrastructure planning, and long-term capital city growth strategies. Sri K. Kanna Babu, IAS, Commissioner, APCRDA, along with senior officials, held detailed discussions with the visiting team on potential collaboration in tourism infrastructure development, academic research partnerships, and sustainable urban planning practices. As a gesture of welcome, the Commissioner presented the delegation with a GI-tagged Amaravati gift bag symbolising the cultural identity of the region.

As part of the field visit, the delegation toured key locations across the capital city, including the Seed Access Road and major development corridors, MLA and MLC Towers, and GAD Towers. The visit also included the Buddha Statue, Buddhist Heritage Area, Amaravathi Archaeological Museum, and Sri Amaralingeswara Swamy Temple, providing the delegates with a comprehensive understanding of Amaravati's cultural heritage alongside its evolving urban landscape.

The visit reflects Amaravati's growing international engagement and reinforces APCRDA's commitment to integrating heritage tourism with sustainable urban development. The Authority reiterated its focus on fostering global collaborations that position Amaravati as a progressive capital city and a destination for culture, innovation, academic exchange, and investment.

**Commissioner's Office,**
**APCRDA**

సాక్షి

# రాజధానిలో దక్షిణ కొరియా బృందం పర్యటన



తాడికొండ: తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న నామి ఐలాండ్, సియోల్ జాతీయ యూనివర్సిటీ(దక్షిణ కొరియా) బృందం సోమవారం రాజధాని అమరావతిలో పర్యటించింది. పర్యటనలో భాగంగా రాయపూడిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధి గురించి సీఆర్డీయే అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం సీఆర్డీయే కమిషనర్ కె.కన్నబాబుతో బృందం భేటీ అయ్యింది. రాజధాని అమరావతి ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించే వివిధ వస్తువులు కలిగిన గిఫ్ట్ బ్యాగ్‌ను కమిషనర్ బృందంలోని సభ్యులకు అందజేశారు. అమరావతిలో పర్యాటక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను కమిషనర్ చర్చించారు. దక్షిణ కొరియా బృందంలో నామి ఐలాండ్ (విద్య – కళలు విభాగం) బృందంలోని సభ్యులు సీఈఓ కయాంగ్ వూ మిన్ సీనియర్ ప్రొడ్యూసర్ జిన్‌వూక్ వోన్, కల్చరల్ ప్రాజెక్టు విభాగం ప్రొడ్యూసర్ జాలాది చిరాగ్ శేషు, సియోల్ జాతీయ యూనివర్సిటీ (ఆసియా సెంటర్) బృందంలోని సభ్యులు డైరెక్టర్ సెంటర్ ఫర్ సౌత్ ఏషియన్ స్టడీస్ సంగ్ యాంగ్ కాంగ్, సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ సీనియర్ రీసెర్చర్ సియాంగో చోయ్ తదితరులు పాల్గొన్నారు.